ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -133 | పేజీలు - 8 వెల —03/- | ఆదివారం 30 ఆగస్టు 2026

# సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్




**మన ఆరోగ్యం ..మన ఫోన్‌లోనే**

**గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే**

**గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్ ద్వారా కనెక్టివిటీ పెంచుతాం**

**గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే అందేలా చేస్తాం**

**అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు**

**పాడేరు,ఆగస్ట్29 (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాల విషయంలో గత పాలకులు ఇప్పుడు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలను ప్రోత్సహించి, ఇప్పుడు వాటిని వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు

మిగతా 2లో.

# గడువు 4 వారాలు పొడిగించాలి

**ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ**



**తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి**

**అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం**

**ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం**

**హైదరాబాద్,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు.

మిగతా 2లో.

# మల్లికార్జున్ ఖర్గేకు న్యాయంచేయాలి

**: రాహుల్ గాంధీ డిమాండ్**



**హైదరాబాద్,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు న్యాయం చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో చేపట్టిన 'శుద్ధి' కార్యక్రమం'పై ఎస్‌సి/ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. న్యూఢిల్లీలో శనివారం

మిగతా 2లో.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

**కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి**

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు.

మిగతా 2లో.

# విశాఖలో తీవ్ర విషాదం..

**ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య**

భార్య, ఇద్దరు కుమార్తెలకు విషమిచ్చి భర్త బలవన్మరణం

రాఖీ పండుగ జరుపుకున్న కొన్ని గంటల్లోనే విషాద ఘటన



2లో.

# అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ

**పీవీ సింధు, గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి వారి అకాడమీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించామన్న రవీంద్ర**

**రాష్ట్రంలో 6 ప్రత్యేక అకాడమీలు ప్రారంభించామని వెల్లడి**

**ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి**



**అమరావతి,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌ను క్రీడారంగంలో ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో పాల్గొన్న మంత్రులు కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి

మిగతా 2లో.

# 2022లో సజ్జల నాపై దాడి చేశాడు

**వైసీపీలో తనకు ఎదురైన అవమానాలపై విజయసాయి రెడ్డి బహిరంగ లేఖ**

**సజ్జల రామకృష్ణారెడ్డి ఒక నమ్మకద్రోహి, టీడీపీ కోవర్ట్ అని సంచలన ఆరోపణలు**

**పార్టీ ప్లీనరీలో తనపై సజ్జల భౌతికంగా దాడి చేసినా జగన్ మౌనంగా ఉన్నారన్న విజయసాయి**

**వైసీపీలో ఇప్పుడు జగన్ నంబర్ 2, సజ్జల నంబర్ 1 అని తీవ్ర విమర్శలు**

**ఆత్మగౌరవం చంపుకోలేకనే రాజ్యసభ పదవికి, పార్టీకి రాజీనామా చేశానని వెల్లడి**



**అమరావతి,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
రాజ్యసభ మాజీ సభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయి రెడ్డి రాజకీయంగా పెను దుమారం రేపారు. వైసీపీలో ఉన్నప్పుడు తనకు ఎదురైన పరిస్థితులు, అవమానాలను వివరిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల

మిగతా 2లో.

# 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**సభ్యులకు కార్యదర్శుల లేఖలు**



**హైదరాబాద్**
రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు సెప్టెంబరు 7 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు కార్యదర్శులు శాసనస భ్యులు, శాసనమండలి సభ్యులకు ప్రత్యేకంగా లేఖలు రాశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సభ్యులకు సమాచారం పంపారు. వర్షాకాల సీజన్ ఎన్ని రోజులు సమావేశాలు జరపాలనే విషయమై బీఏసీ సమావేశంలో నిర్ణయిస్తారు. ఎనిమిదో విడతకు సంబంధించి రెండో సమావేశాలు కావడం గమనార్హం

మిగతా 2లో.

**అమృతమూర్తికి 8వ వర్థంతి**



కీ॥శే॥ శ్రీమతి పల్లె ఉమ గారు

మా ఇంటి దీపమై మాకు వెలుగై కడవరకు మా వెన్ను తట్టి మాకు మార్గదర్శకురాలిగా అన్ని వేళలా మమతాను రాగాలతో మా జీవితాలలో వెలుగునింపి, మా కోసం, శ్రీ బాలాజీ విద్యాసంస్థల అభ్యున్నతి కోసం మరియు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషిచేసి, మా నుండి భౌతికంగా కానరాని తీరాలకు చేరుకున్న నీ మరణము తీరనిలోటు, ఎన్ని జన్మలెత్తిన నీ ఋణం తీర్చుకోలేము.

మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

నోట్ : ఈ వర్థంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

భర్త : డా॥ పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి వర్యులు
కుమారుడు : డా॥ పల్లె క్రిష్ణకిషోర్, Chairman, SBES కోడలు : పల్లె సింధూర, M.L.A., Puttaparthi
మనుమడు : వియాన్ మనుమరాలు : వన్ష్య

# అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ

**మొదటిపేజీ తరువాయి** తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు.

భారతదేశానికే ఆదర్శంగా రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ 'స్పోర్ట్స్ సిటీ'తో పాటు 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. క్రీడలను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించడానికి పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖ క్రీడాకారుల అకాడమీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ప్రారంభించామని, ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని రికార్డు సృష్టించారని గుర్తు చేస్తూ, రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు.

రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రాన్ని వైజాగ్, అమరావతి, తిరుపతిగా 3 జోన్లుగా విభజించినట్లు తెలిపారు. క్రీడా పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు సీఎస్ఆర్ నిధులతో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానాలను అభివృద్ధి చేసి గ్రామీణ యువతకు క్రీడా సదుపాయాలు మెరుగుపరచనున్నట్లు వివరించారు.

# 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**మొదటిపేజీ తరువాయి**

. ఈ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకోవడంతో సమావేశాలను కనీసం వారం రోజులపాటు నిర్వహించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. జెన్ జీలను అసెంబ్లీ, పార్లమెంటుకు పోటీచేసేలా అర్హతలను సవరించే బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపాదించే అవకాశాలు లేకపోలేదని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.అసెంబ్లీ సమావేశాల కంటే ముందు మరోసారి మంత్రివర్గ సమావేశం జరగనుంది. సర్కారుపై ప్రతిపక్షాలు విరివిగా విమర్శలకు దిగుతున్న నేపథ్యంలో సమావేశాల ద్వారా గుణపాఠం చెప్పేందుకు అధికారపక్షం ఈ సమావేశాలను ఉపయోగించుకునే అవకాశం కనిపిస్తున్నది. ఇదిలావుండగా బీఆర్ఎస్ సైతం ఈ సమావేశాల్లో సర్కారును ఇరుకున పెట్టాలని భావిస్తున్నది. సమావేశాలు ప్రారంభం రోజున జరిగే బీఏసీలో ఎన్ని రోజులు అసెంబ్లీ, మండలి జరగనున్నాయనే విషయమై స్పష్టత రానుంది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతి, మండలి కార్యదర్శి డాక్టర్ నరసంహచారి సన్నాహాలు ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా అసెంబ్లీ భవనానికి మరమ్మతులు జరుగుతున్న సంగతి తెలిసిందే. తొలిసారిగా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో తరహాల అసెంబ్లీలో కూడా ఏర్పాట్లు జరుగుతున్నది. మరమ్మతులు వేగంగా పూర్తిచేసే పనిలో అధికారయంత్రాంగం ఉంది.

# గడువు 4 వారాలు పొడిగించాలి

**మొదటిపేజీ తరువాయి**

రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు.

దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# విశాఖలో తీవ్ర విషాదం..

విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం చింతలగ్రహారం కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. మల్లా వినోద్‌కుమార్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి బలవన్మరణానికి పాల్పడ్డాడు.

వివరాల్లోకి వెళితే.. స్థానికుల నుంచి అందిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంట్లో వినోద్‌కుమార్ ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించగా, ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలు విగతజీవులుగా పడి ఉన్నారు. వినోద్‌కుమార్ ముందుగా తన భార్య, పిల్లలకు విషం ఇచ్చి, ఆ తర్వాత తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.రాఖీ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన కొన్ని గంటల్లోనే ఈ దారుణ ఘటన జరగడం అందరినీ కలచివేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. కుటుంబం ఇంతటి తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన కారణాలపై దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# మల్లికార్జున్ ఖర్గేకు న్యాయంచేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ చర్యను 'నేరం'గా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు న్యాయం చేయాలని, ఈ చర్యపై కేసు నమోదు చేయాల్సిందిగా ప్రధాని మోడీ అధికారులను ఆదేశించాలని పేర్కొన్నారు. ఖర్గేకు న్యాయం జరిగేలా చూడటం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాధ్యత అని అన్నారు. రాజ్యాంగంప్రకారం అంటరానితనం నిషేధమని, అది నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. అయినా బిజెపి/ఆర్ఎస్ఎస్‌లు ఆ చర్యను పాటిస్తున్నాయని మండిపడ్డారు.

'ఆ ప్రదేశం నినాదాలతో కలుషితమైంది' అని ఉత్తరాఖండ్ బిజెపి అధ్యక్షుడు మహేంద్ర భట్ ఈ చర్యను సమర్థిస్తూ వ్యాఖ్యానించిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. రాజ్యసభ ప్రతిపక్షనేత పట్ల ఇటువంటి చర్యలకు పాల్పడితే.. ఇక పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి పట్ల ఎలా వ్యవహరిస్తారో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ఘటన బిజెపి-ఆర్ ఎస్ఎస్ మనస్తత్వాన్ని బయటపెడుతోందని, దళితులు గౌరవంగా,విజయంతో జీవించడం వారికి ఇష్టంలేదని దుయ్యబట్టారు. ఈ నెల8వ తేదీన హల్ద్వానిలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన విజయ శంఖనాద్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రసంగించారు. రెండు రోజుల తర్వాత, ఆ ప్రదేశం అపవిత్రమైందంటూ శ్రీరామ్ సేన సభ్యులు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.

# ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు తీరుపై మంత్రి అనగాని ఆగ్రహం

**ఉద్యోగుల ముసుగులో బొప్పరాజు రాజకీయ అజెండాతో పనిచేస్తున్నారని ఆరోపణ**

**వైసీపీ బకాయిలను కూటమి ప్రభుత్వంపై నెట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ**

**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం**



ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వ్యవహారశైలిపై రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన ఉద్యోగుల సమస్యల అజెండాతో కాకుండా, ఒక స్పష్టమైన రాజకీయ అజెండాతో పనిచేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలను చెడగొట్టేలా బొప్పరాజు అతిపోకడలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు.

శనివారం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ, "ఉద్యోగుల సమస్యల అజెండాగా బొప్పరాజు పనిచేస్తున్నారా? లేక పొలిటికల్ అజెండాతో పనిచేస్తున్నారా?" అని సూటిగా ప్రశ్నించారు. చర్చల సమయంలో ఉద్యోగులను రెచ్చగొట్టేలా ఆయన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెట్టిందనే రీతిలో బొప్పరాజు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు."కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుదల చేసిన నిధుల గురించి బొప్పరాజు ప్రస్తావించకపోవడం చూస్తుంటే ఆయన ధోరణి ఏంటో అర్థమవుతోంది. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై పూర్తి చిత్తశుద్ధితో ఉంది. తీవ్రమైన ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలోని పెండింగ్ బిల్లులను కూడా ఇప్పటికే చాలా వరకు చెల్లించాం" అని మంత్రి అనగాని వివరించారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడం వెనుక ఆయన ఉద్దేశాలు వేరే ఉన్నాయని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు.

# సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్

**మొదటిపేజీ తరువాయి**

. అరకు నియోజకవర్గంలోని గన్నెలలో శనివారం జరిగిన 'సంజీవని' ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం కోల్పోయాక మరో మాట మాట్లాడటం వారి నైజానికి నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు.




స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవం అయితే, సదరు నియోజకవర్గ ఇన్చార్జిదే బాధ్యత... వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్ ఉండదు అని జగన్ వైసీపీ నేతలను హెచ్చరించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టుపట్టించారని చంద్రబాబు ఆరోపించారు. 'జే బ్రాండ్లు' పేరుతో కల్తీ మద్యం అమ్మి వేల మంది ప్రాణాలతో చెలగాటమాడారని, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక మద్యం విధానాన్ని ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో బలవంతపు మత మార్పిడులకు పాల్పడ్డారని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. ఆర్డీఓ స్థాయి అధికారులను ఎంపిక చేసే గ్రూప్-1 పరీక్ష పత్రాలను ఒక ఎలక్ట్రీషియన్, అటెండర్‌తో దిద్దించి అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారని మండిపడ్డారు.

ఇక తన పర్యటన ముఖ్య ఉద్దేశమైన 'సంజీవని' ప్రాజెక్టు వివరాలను సీఎం వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజల చెంతకే వైద్యం అందించే ఈ ప్రాజెక్టు, ఆరోగ్య రంగంలో తదుపరి స్థాయి విప్లవమని అభివర్ణించారు. ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందించి, వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాల మెరుగుదలకు రూ.250 కోట్లతో 'ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తున్నామని, త్వరలో అన్ని మండలాల్లో జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాలకు మందులు, వ్యాక్సిన్లు పంపడంతో పాటు రక్త నమూనాలను ల్యాబ్‌లకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తామని వివరించారు.

గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం ఐదు సూత్రాల ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో రూ.1,000 కోట్లతో 905 కిలోమీటర్ల రోడ్లు నిర్మిస్తున్నామని, 1.60 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇస్తామని చెప్పారు. అరకు కాఫీ సాగును మరో లక్ష ఎకరాలకు విస్తరించి, హోమ్‌స్టేల ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహించి గిరిజనులకు ఆదాయ మార్గాలు పెంచుతామన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాల కోసం తీసుకొచ్చిన జీఓ నంబర్ 3ని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సుప్రీంకోర్టు రద్దు చేసిందని, త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయం తెస్తామని భరోసా ఇచ్చారు.




రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపైనా చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టుకు కృష్ణా జలాలను, సెప్టెంబర్ 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# 2022లో సజ్జల నాపై దాడి చేశాడు

**మొదటిపేజీ తరువాయి**

రామకృష్ణారెడ్డిపై నిప్పులు చెరుగుతూ సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేశారు. తనపై "నమ్మకద్రోహి" అంటూ వైసీపీలోని ఓ వర్గం దుష్ప్రచారం చేయిస్తున్నందునే ఈ లేఖ రాయాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ లేఖలో ఆయన చేసిన ఆరోపణలు, వెల్లడించిన విషయాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.

**సజ్జల ఒక నమ్మకద్రోహి, టీడీపీ కోవర్ట్**

"నేనే గనక నమ్మకద్రోహిని అయితే, ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకుని సీబీఐ, ఈడీ చార్జిషీట్లలో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. జగన్‌గారికి నమ్మకస్తుడిననే ఒకే ఒక్క కారణంతో ప్రతి చార్జిషీట్‌లో నన్ను ఏ-2గా చేర్చారు. జగన్‌గారు 16 నెలలు జైల్లో ఉంటే, నేను 15 నెలలు జైల్లో ఉన్నాను. నమ్మకద్రోహం నా రక్తంలో ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడిని" అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

2024 ఎన్నికల తర్వాత కూడా తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో ఏ-5గా, కాకినాడ సీపోర్టు కేసులో ఏ-2గా తనను చేర్చారని, కానీ ఈ రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో "సకల శాఖల మంత్రి" అయిన సజ్జల పేరు ఒక్క చార్జిషీట్‌లో కూడా లేకపోవడం గమనార్హమన్నారు. జగన్‌కు వెన్నుపోటు పొడుస్తూ, టీడీపీతో కలిసి ఎలా పనిచేయాలో, కేసులు లేకుండా ఎలా చూసుకోవాలో ఆ "కోటరీ నాయకుడికి" తెలిసినంత తనకు తెలియదని ఎద్దేవా చేశారు.

**ప్లీనరీలో భౌతిక దాడి.. జగన్ ప్రేక్షకపాత్ర**

2022లో మంగళగిరిలో జరిగిన పార్టీ ప్లీనరీలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై నేరుగా భౌతికంగా దాడి చేశారని, ఈ విషయం జగన్‌కు తెలిసినా ప్రేక్షకపాత్ర వహించారని విజయసాయి రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. పార్టీలో ఉన్న ఇతర నాయకులు కూడా ఈ ఘటనను చూశారని తెలిపారు. అప్పటికే సజ్జల చేతిలో జగన్ బందీ అయిపోయారని, అందుకే తనను పూర్తిగా పక్కనపెట్టేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో "సాయన్నకు వయసైపోయింది, ముసలోడైపోయాడు" అంటూ అనుబంధ సంఘాల బాధ్యతల నుంచి తప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ తర్వాత ఉత్తరాంధ్ర, గుంటూరు నుంచి తిరుపతి వరకు ఉన్న జిల్లాల ఇంఛార్జ్ బాధ్యతల నుంచి, చివరకు కోర్ కమిటీ నుంచి కూడా తొలగించారని వివరించారు. ఇలాంటివి మొత్తం 74 అవమానాలు జరిగాయని, ఎన్నో విషయాలు కడుపులోనే దాచుకున్నానని అన్నారు.

**సకల శాఖల మంత్రిగా సజ్జల.. జగన్‌కు గోడ కట్టారు**

"2019లో పార్టీ ఘనవిజయం సాధించిన తర్వాత సజ్జల ప్రమేయం శృతిమించింది. పరిపాలన జగన్‌గారు చేశారా లేక సజ్జల 'సకల శాఖల మంత్రి'గా, రాజ్యాంగేతర శక్తిగా తన ముఠాతో చేశారా? ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు సైతం అపాయింట్‌మెంట్లు ఇవ్వకుండా జగన్‌ను కలవనీయకుండా గోడ కట్టింది సజ్జల కాదా?" అని విజయసాయి రెడ్డి తీవ్రస్థాయిలో ప్రశ్నించారు.

పెద్దిరెడ్డి, బొత్స, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి వంటి సీనియర్ నేతలందరినీ రీజినల్ కోఆర్డినేటర్లుగా పెట్టి, అందరూ చీఫ్ కోఆర్డినేటర్ సజ్జలకు రిపోర్ట్ చేయాలన్న ఆదేశాలు తనకు ఆమోదయోగ్యం కాలేదన్నారు. అందుకే తన ఆత్మగౌరవాన్ని చంపుకుని పనిచేయలేక, నాలుగేళ్ల రాజ్యసభ పదవీకాలాన్ని ముందే వదులుకుని పార్టీకి కూడా రాజీనామా చేశానని స్పష్టం చేశారు.

వైసీపీలో నంబర్ 2 జగన్.. నాది కోవర్ట్ రాజకీయం కాదు

"ఇప్పుడు వైసీపీలో నంబర్ 2 ఎవరంటే జగన్‌గారు. నంబర్ 1 ఎవరంటే 'సకల శాఖల మంత్రి' సజ్జల" అని విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ కొత్త నంబర్ వన్‌కు నమస్కారాలు, సాష్టాంగాలు పెడుతూ తాను సర్దుకుపోలేనని, అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చానని తెలిపారు. తాను జగన్‌కు ఎన్నడూ ద్రోహం చేయలేదని, చేయబోనని స్పష్టం చేశారు.

పార్టీని కబ్జా చేసి, జగన్‌ను మోసం చేస్తూ కోవర్ట్ రాజకీయం చేయడం తనకు చేతకాదని, తాను ప్రజాస్వామ్యబద్ధంగా నేరుగా గెలిచేందుకే యుద్ధం చేస్తానని, అందుకే కొత్త పార్టీ పెడుతున్నానని ప్రకటించారు. పార్టీలో ఎవరు కోవర్టుగా పనిచేస్తున్నారో కార్యకర్తలు, అభిమానులు ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. మరో సందర్భంలో మీడియా ద్వారా మరిన్ని నిజాలు తెలియజేస్తానని తన లేఖను ముగించారు.

# ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఎని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# 31 వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

## నిర్వాసితుల కోసం రూ.4.07 కోట్ల నిధుల విడుదల -ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)** వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఈ నెల 31న జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు స్వచ్ఛందంగా తరలించేందుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.4.07 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా పశువుల దాణా, నిత్యావసర సరుకులు, మహిళలకు ప్రత్యేక కిట్లను అందించనుంది.



వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని 10 గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల వద్ద ఉన్న పశువులకు 30 రోజుల పాటు దాణా అందించనున్నారు. మొత్తం 4,933 పశువులకు దాణా అందించేందుకు రూ.65.8 లక్షలు కేటాయించారు. ఇందుకోసం మొత్తం 295.98 మెట్రిక్ టన్నుల దాణా అవసరమని అధికారులు అంచనా వేశారు. నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించేందుకు ప్రభుత్వం రూ.2.81 కోట్లు కేటాయించింది. మొత్తం 10,000 మందికి నిత్యావసర సరుకుల కిట్లను అందించనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ.2,818గా నిర్ణయించారు. ఈ కిట్‌లో 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో చక్కెర, లీటర్ వంటనూనె, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళాదుంపలు ఉంటాయి. నిర్వాసితులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించే సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా కిట్లను అందించనున్నారు. మొత్తం 6,000 కిట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ.1,000గా ఉంటుంది. ఇందులో చీర, గాజులు, పసుపు, కుంకుమ ఉంటాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ.60 లక్షలు కేటాయించింది. పశువుల దాణా, నిత్యావసర సరుకుల కిట్లు, మహిళలకు ప్రత్యేక కిట్ల కోసం కలిపి ప్రభుత్వం మొత్తం రూ.4.068 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా తరలించేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే నిర్వాసితులకు పరిహారం కింద ప్రభుత్వం రూ.768 కోట్లు అందించినట్లు అధికారులు తెలిపారు.

రిపబ్లిక్
ఆదివారం 30 ఆగస్టు 2026

# కాంట్రాక్ట్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

**సమస్యలను అడిగి తెలుసుకున్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన నేపథ్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు వారితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది వివరించిన సమస్యలను సానుకూలంగా విన్న ఆయన, వాటిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూపరింటెండెంట్ సూచించారు. కాంట్రాక్ట్ సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరై తమ బాధ్యతలను నిర్వర్తించాలని, వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా సహకరించాలని కోరారు. రోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రిలో వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు సిబ్బంది సహకరించాలని డాక్టర్ కే. వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు నూతన వస్త్రాల అందజేత

**నిత్యసురభి పుట్టినిల్లు చైర్మన్ నిర్మల చేయూత -పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు డ్రెస్సులు**






**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థుల పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలనునిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ట్రస్ట్ చైర్మన్ నిర్మల మురళి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆదిమూర్తి నగర్‌లోని బీసీ వసతి గృహంలో విద్యార్థులకు అందజేశారు. ట్రస్ట్ సభ్యులు మళగవేలి లక్ష్మీరెడ్డి, అరుణ దంపతుల కుమారుడు నిఖిల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. వసతి గృహంలో చదువులో ప్రథమ స్థానంలో నిలిచిన 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి పంజాబీ డ్రెస్సులను అందజేశారు. విద్యార్థులు రానున్న తరగతుల్లోనూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ట్రస్ట్ సభ్యులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే జీవిత పరమార్థాన్ని అర్థం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. చదువులో రాణించేందుకు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే క్రమంలో ఎదురయ్యే కష్టాలను ఇష్టంగా స్వీకరించాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సేవాగుణాన్ని కూడా అలవర్చుకోవాలని, ఆపదలో ఉన్నవారికి, అవసరాల్లో ఉన్నవారికి తమవంతు సహకారం అందించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వసతి గృహ హెచ్‌డబ్ల్యూఓ మాధవిలత మాట్లాడుతూ నిఖిల్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేలా సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, హెచ్‌డబ్ల్యూఓ మాధవిలత, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషను పరిరక్షించాలి



**గుత్తి ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్ ):** గుత్తి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి మాట్లాడుతూ.. మాతృభాష ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో కీలకమైనదన్నారు. మాతృభాషపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని, తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మాతృభాషను కాపాడుకోవడంతో పాటు, దాని ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. మాతృభాష ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# గుత్తి కోటపై రాష్ట్రవ్యాప్తంగా పోటీలు

**సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ**



**అనంతపురం,/ గుత్తి ఆగస్టు 29: (రిపబ్లిక్ న్యూస్ )**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెప్టెంబరు 27న గుత్తిలో నిర్వహించనున్న కార్యక్రమాల నేపథ్యంలో గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి కోటను జిల్లా ప్రజలు సందర్శించి దాని చారిత్రక విశేషాలను తెలుసుకోవాలని కోరారు. గుత్తి కోటను భవిష్యత్తులో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గుత్తి కోట అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో పాటు కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమని కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ అన్నారు. పోటీల ద్వారా విద్యార్థులు, యువతలో గుత్తి కోట చరిత్రపై అవగాహన పెంపొందించడంతో పాటు కోట విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అవార్డు గ్రహీత ఎద్దుల సూర్యనారాయణరెడ్డిని కలెక్టర్ ఆనంద్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమితి సభ్యుడు గట్టు వీరేష్, సాయి తైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**13 చోరీ కేసుల ఛేదింపు**
**రూ.60 లక్షల సొత్తు స్వాధీనం**
**బస్సుల్లో ధ్యాస మళ్లించి చోరీలు**
**గుజరీ ముసుగులో ఇళ్లలో దొంగతనాలు**



**అనంతపురం క్రైమ్, ఆగస్టు 29,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను గుత్తి పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి సుమారు రూ.60 లక్షల విలువైన 393 గ్రాముల బంగారు ఆభరణాలు, 100 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.1,49,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.
ఈ ముఠా అరెస్టుతో గుత్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 11 కేసులు, అనంతపురం త్రీటౌన్, ఉరవకొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన ఒక్కో కేసు చొప్పున మొత్తం 13 చోరీ కేసులు ఛేదించినట్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. శనివారం అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.
అరెస్టయిన వారిలో ఎరుకల రమణమ్మ (46), ఎరుకల గంగమ్మ (31), ఎరుకల సుంకమ్మ (36), పి.ఆనంద్ (27), మరో ఎరుకల సుంకమ్మ (36), వనార్చి చిట్టెమ్మ (43) ఉన్నారు. వీరిలో రాయదుర్గం ప్రాంతానికి చెందిన ఎరుకల రమణమ్మ, గంగమ్మ, సుంకమ్మలు, పి.ఆనంద్, మరో ఎరుకల సుంకమ్మ పరస్పరం బంధువులు, పరిచయస్తులుగా పోలీసులు గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ముఠాగా ఏర్పడి ఇళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.
ముఠాలోని వనార్చి చిట్టెమ్మ బ్యాగ్ లిఫ్టింగ్ చోరీల్లో ఆరితేరినట్లు పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లు, రద్దీ ప్రాంతాలు, బస్సులు, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకునేది. తన ముఠా సభ్యులతో కలిసి ప్రయాణికుల్లా బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తూ బాధితుల ధ్యాసను మళ్లించి పర్సులు, బ్యాగులు, వాటిలోని విలువైన వస్తువులను అపహరించేదని వెల్లడించారు. గతంలోనూ అనంతపురం టూటౌన్ పోలీసులు అరెస్టు చేసిన ఓ చోరీ ముఠాతో కలిసి నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు.
ఇక మిగిలిన ఐదుగురు నిందితులు గుజరీ ఏరుకునే ముసుగులో గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించేవారు. యజమానులు ఇంట్లో లేని సమయాన్ని గమనించి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బంగారు ఆభరణాలు, నగదు తదితర వస్తువులను అపహరించేవారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా గుత్తి, అనంతపురం, ఉరవకొండ ప్రాంతాల్లో వరుసగా చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది.
నిందితుల నుంచి 393 గ్రాముల బంగారు ఆభరణాలు, 100 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.1,49,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ.60 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు.




**రికవరీ చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ**
అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో గుత్తి సీఐ రామారావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు శేషగిరి, జయపాల్‌రెడ్డి, ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, తులశన్నతో పాటు హెచ్‌సీలు, కానిస్టేబుళ్లు కేసుల ఛేదింపులో కీలకంగా వ్యవహరించారని ఎస్పీ తెలిపారు. చాకచక్యంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఎయిడ్స్‌పై అవగాహనకు ‘సురక్ష చైతన్య యాత్ర’

**15 రోజుల పాటు కర్నూలు నగరంలో విస్తృత ప్రచారం.. వ్యాధి నివారణ, వ్యాప్తి మార్గాలు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆధ్వర్యంలో ‘ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర’ వాహనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, జిల్లా కుష్టువ్యాధి మరియు ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ ఆసుపత్రి ఆవరణలో ఈ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన




కల్పించడమే ఈ చైతన్య యాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ‘ఎయిడ్స్ సురక్ష చైతన్య యాత్ర’ వాహనం 15 రోజుల పాటు కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించనుంది. వాహనం ద్వారా ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తికి సంబంధించిన మార్గాలు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఎయిడ్స్ పట్ల భయాందోళనలకు గురికాకుండా, వాస్తవాలను తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను వీడి, వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలను పాటించాలని వారు కోరారు. వ్యాధిపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# నగర రూపురేఖలు మార్చేలా సుందరీకరణ

**9 ప్రధాన కూడళ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక.. టర్ఫ్ గడ్డి, వాటర్ ఫౌంటెన్ల ఏర్పాటు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
కర్నూలు నగరాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రధాన కూడళ్లు, రహదారులు, డివైడర్లు, నడకబాటల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరంలోని ఐదు రహదారుల కూడళ్లలో చేపట్టిన ఆధునికీకరణ పనులను ఆయన పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని 9 ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కూడళ్లలో టర్ఫ్ గడ్డి ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ఫౌంటెన్ల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు సుమారు రూ.30 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న డివైడర్లకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, నడకబాటల్లో అవసరమైన మరమ్మతులు చేపట్టడం వంటి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నగరంలోని ప్రధాన రహదారుల వెంట పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటడంతో పాటు, గోడలపై ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన చిత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.
కర్నూలు నగరానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా సుందరీకరణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. కూడళ్ల అభివృద్ధితో పాటు నగర పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడటంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉద్యానవన విభాగం సహాయ సంచాలకుడు ప్రతాప్‌రెడ్డి, డీఈఈ కృష్ణలత తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర స్వామి సప్తరాత్రోత్సవాలకు పటిష్ట భద్రత

**మంత్రాలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
మంత్రాలయంలో ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీ రాఘవేంద్ర స్వామి 355వ సప్తరాత్రోత్సవాల సందర్భంగా భక్తుల భద్రతకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఆయన మంత్రాలయంలోని ఆలయ పరిసరాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ముఖ ద్వారం నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వరకు భక్తుల రాకపోకలు, క్యూ లైన్లు, దేవాలయ ప్రాకారం, తుంగభద్ర నది తీర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలను ఎస్పీ పరిశీలించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు, ఇతర భద్రతా వ్యవస్థలను తనిఖీ చేశారు. ఉత్సవాల సందర్భంగా ఫాల్కన్ వాహనం, డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, సీసీ కెమెరాలు తదితర ఆధునిక భద్రతా పరికరాలను వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుమారు 300 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
సప్తరాత్రోత్సవాల ఏర్పాట్లపై శ్రీమఠం సహాయ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి ఎస్పీకి వివరించారు. ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు.
ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, మంత్రాలయం సీఐ దస్తగిరి, సీఐ రామాంజులు, శ్రీమఠం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా పకడ్బందీ చర్యలు

**విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలపై నిరంతరం నిఘా.. -మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించాలి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
జిల్లాలోని విద్యార్థులు, సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. యువత భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, సంక్షేమ వసతి గృహాలు, ఈగల్ టీమ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ కేసుల్లో చిక్కుకుంటే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు, మీడియా తదితర ప్రచార మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. విద్యాసంస్థల పరిసరాల్లోని దుకాణాలపై కూడా గట్టి నిఘా ఉంచి, నిబంధనలకు విరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు






గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**గంజాయి సాగుపై ప్రత్యేక నిఘా**
ఆదోని రెవెన్యూ డివిజన్ పరిధిలోని చిప్పగిరి, పెద్దహరివాణం, హాలహర్వి, ఆలూరు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రైతులు, ఇతరులు రహస్యంగా గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేసి, సాగును అరికట్టే చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మిని ఆదేశించారు.

**హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు**
సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం, స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని ఆదేశించారు.
వసతి గృహాల్లో తగిన నీటి వసతి, మెష్‌ల ఏర్పాటు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ప్రశాంతమైన వాతావరణం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే వసతి గృహాల పనితీరుపై థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహిస్తామని హెచ్చరించారు. వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డీఈఓ సుధాకర్, ఎస్ఎస్ఏ పీఓ లోకరాజు, ఆర్ఐఓ లాలెప్ప, జిల్లా ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు రాధిక, ప్రసూన, డీవీవీ సురేష్‌బాబు, రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్ పుష్పరాజ్, మైనారిటీ సంక్షేమ అధికారిణి సబిహా పర్వీన్, జ్యోతిబా పూలే విద్యాలయ జూనియర్ లెక్చరర్ యమునాదేవి, లీగల్ టీమ్ ఎస్సై రమేష్‌నాయక్, హెడ్ కానిస్టేబుల్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# నీట్-పీజీ పరీక్షకు పటిష్ట బందోబస్తు

**7 కేంద్రాల్లో 2,144 మంది అభ్యర్థులు.. ఉదయం 8.30 గంటల్లోపు కేంద్రాలకు చేరుకోవాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
కర్నూలు జిల్లాలో ఆదివారం (ఆగస్టు 30) నిర్వహించనున్న నీట్‌పీజీ పరీక్షకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, మొత్తం 2,144 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు.
పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను ఉదయం 7 గంటల నుంచే అనుమతిస్తామని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఉదయం 8.30 గంటల్లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఎస్పీ సూచించారు. పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

**జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాలు**
ఐయాన్ డిజిటల్ జోన్‌కర్నూలు, పూజ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, డా.కె.వి. సుబ్బారెడ్డి స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, దూపాడు, కల్లూరు మండలం.
డా.కె.వి. సుబ్బారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు రైల్వే స్టేషన్, లక్ష్మీపురం పోస్టు.




ఐయాన్ డిజిటల్ జోన్, దూపాడు రైల్వే స్టేషన్ ఎదురుగా, లక్ష్మీపురం పోస్టు.
జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాల రోడ్డు, కర్నూలు. యునిడాడ్ టెక్నాలజీస్ సర్వీసెస్, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. భీమా ఇంజనీరింగ్ కళాశాల, ఆలూరు రోడ్డు, ఆదోని.
సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల, ఎర్రకోట, ఎమ్మిగనూరు.

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**
అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు, పరీక్ష సజావుగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

**సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**
పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. పరీక్షా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాసి తమ లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

**హెల్ప్‌డెస్క్ ఏర్పాటు**
నీట్‌పీజీ2026 పరీక్ష నిర్వహణకు సంబంధించి కర్నూలు కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్/కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు లేదా సలహాలు అవసరమైతే 08518277305 ల్యాండ్‌లైన్ నంబర్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని ఎస్పీ సూచించారు.

# డీసీసీ అధ్యక్షుడు బోయ క్రాంతి నాయుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

**కులం పేరుతో దూషించారని ఆరోపణ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా చర్యలు ఎందుకు లేవు?- కోడుమూరు కాంగ్రెస్ ఇన్‌చార్జి అనంతరత్నం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు బోయ క్రాంతి నాయుడిని వెంటనే అరెస్ట్ చేయాలని కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అనంతరత్నం పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. తనను కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైందని, అయినప్పటికీ ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.
కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనంతరత్నం మాట్లాడుతూ.. దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆగస్టు 16న కోట్ల ఘాట్‌లో నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. పార్టీ సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డికి స్వాగతం పలికేందుకు తాను, కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు జిలానీ భాష, మూడో వార్డు ఇన్‌చార్జి జావీద్, 48వ వార్డు ఇన్‌చార్జి షేక్ జబీర్ తదితరులు పార్టీ




కార్యాలయం వద్ద వేచి ఉన్నామని చెప్పారు.
ఈ సమయంలో అక్కడే ఉన్న డీసీసీ అధ్యక్షుడు బోయ క్రాంతి నాయుడు తమను ఉద్దేశించి కులపరమైన వ్యాఖ్యలు చేశారని అనంతరత్నం ఆరోపించారు. దీనిపై తాను ప్రశ్నించగా తనను కూడా కులం పేరుతో దూషించారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న వ్యక్తి ఇలా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.
ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని అనంతరత్నం తెలిపారు. పోలీసులు విచారణ అనంతరం బోయ క్రాంతి నాయుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారని చెప్పారు.

**కేసు నమోదైనా అరెస్ట్ ఎందుకు చేయడం లేదు?**
కేసు నమోదైన తర్వాత కూడా బోయ క్రాంతి నాయుడు తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ సోషల్ మీడియా వేదికగా వివిధ వర్గాల మధ్య వివాదాలు సృష్టించేలా వ్యవహరిస్తున్నారని అనంతరత్నం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇతర రాజకీయ నాయకులు, వర్గాలను ఈ వ్యవహారంలోకి లాగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకు కూడా ఎలాంటి హాని జరిగినా అందుకు బోయ క్రాంతి నాయుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. "చట్టం అందరికీ సమానమే. కేసు నమోదైన తర్వాత కూడా అరెస్ట్ చేయకపోతే బాధితులకు న్యాయం ఎక్కడ?" అని ప్రశ్నించారు. పోలీసు అధికారులు ఈ వ్యవహారంలో తక్షణమే జోక్యం చేసుకుని బోయ క్రాంతి నాయుడిని అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగితే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అనంతరత్నం స్పష్టం చేశారు.

# మాతృభాషపై మమకారం పెంచాలి

**శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి**
**ఘనంగా తెలుగు భాషా దినోత్సవం**
**తెలుగు ఔన్నత్యాన్ని చాటిన చిన్నారులు**

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్):**
మాతృభాషపై విద్యార్థుల్లో మమకారం పెంపొందించడంతో పాటు తెలుగు భాష ఔన్నత్యం, గొప్పతనాన్ని చేయడం నేటి సమాజంలో ఎంతో అవసరమని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని షిరిడీనగర్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు భాష ప్రాధాన్యతను తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థినీ విద్యార్థులు తెలుగు భాష





గొప్పతనం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వివిధ వేషధారణలు ధరించి ఆకట్టుకున్నారు. ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు భాషకు సంబంధించిన అంశాలతో చేసిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంతో కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు.
ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సాంస్కృతిక, సాహిత్య, కళా, క్రీడా తదితర రంగాల్లోనూ తమ ప్రతిభను చాటాలని సూచించారు. మాతృభాషను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలుగు భాషపై ఆసక్తిని పెంచుకుంటూ, తమ దైనందిన జీవితంలోనూ మాతృభాషకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ భాను, డీన్ సుధామణి, మాధవి, నీరజ, కోమలి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులు మందలించారని అలిగి ఇంటి నుండి వెళ్లిన10ఏళ్ళ బాలుడు...
## క్షేమం గా తల్లితండ్రుల కి అప్పగించిన రేణిగుంట పోలీసులు..

**రేణిగుంట ఆగష్టు:29(రిపబ్లిక్ న్యూస్ )**
ఈ రోజు ఉదయం తిరుపతికి చెందిన ధనుష్, వయస్సు 10 సంవత్సరాలు, జీవకోనలోని శ్రీ సదీశ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. సరిగ్గా చదవడం లేదని తల్లిదండ్రులు మందలించడంతో కోపానికి గురైన బాలుడు, ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వచ్చాడు. మంగళం రోడ్డులో బాలుడు ఒంటరిగా ఉండటాన్ని తారకరామ నగర్‌కు చెందిన రామచంద్ర అనే ఆటో డ్రైవర్ గుర్తించి, వెంటనే రేణిగుంట పోలీసులకు అప్పగించాడు. రేణిగుంట పోలీసులు బాలుడి తల్లిదండ్రులు ఎనుగుల శ్రీనివాసులు, రెడ్డెమ్మ వారికి మరియు పాఠశాల యాజమాన్యానికి సమాచారం అందించి, బాలుడిని సురక్షితంగా అతని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు పోలీసులపై మరియు బాలుడిని గుర్తించి పోలీసులకు అప్పగించిన రామచంద్రపై సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



## గంజాయి నిర్మూలన, యువత భవిష్యత్తే ముఖ్యం...
## : డీఎస్పీ శ్రీనివాసరావు



**రేణిగుంట ఆగష్టు :29(రిపబ్లిక్ న్యూస్ )**
రేణిగుంట పట్టణంలోని తారకరామా నగర్ నందు డీఎస్పీ శ్రీనివాసరావు సిఐ జయచంద్ర ఆధ్వర్యంలో గంజాయి మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం,వారి కుటుంబం భవిష్యత్తు పై ప్రభావం పడుతుందని అన్నారు. గంజాయి రాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు చేయించారు. గంజాయి విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తప్పవని సిఐ జయచంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు




# పల్లె బాటలో ఈగల్ టీం

**మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: సీఐ వేణుగోపాల్**

**గంజాయి, మాదకద్రవ్యాలపై వెలమకూరులో అవగాహన**

**దేవనకొండ, ఆగస్టు 29( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ మండలం వెలమకూరు గ్రామంలో ఈగల్ టీం ఆధ్వర్యంలో శనివారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణుగోపాల్ పాల్గొని యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంతో పాటు విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత పట్టణాలకు వెళ్లినప్పుడు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత తమ సమయాన్ని విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సత్ప్రయోజనాలకు వినియోగించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులతో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈగల్ టీం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులతో పాటు దేవనకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. "మత్తుకు దూరం మంచి భవిష్యత్తుకు మార్గం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.




## జాతి స్ఫూర్తి ప్రదాతలు గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్చంద్

**భాషల్లో కల్లా తెలుగు భాష లెస్స అన్నారు పెద్దవాళ్లు**



**ఓర్వకల్ ప్రతినిధి ,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)** సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాతలుగా తెలుగు భాష వ్యవహారిక శైలి పితామహులు గిడుగు రామ్మూర్తి, హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ నిలుస్తారని కర్నూలు జిల్లాఓర్వకల్ మండలం శకునాల గ్రామంలోజిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన మేజర్ ధ్యాన్చంద్ గిడుగు రామమూర్తిల జన్మదినలను పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాష దినోత్సవం సందర్భంగా వ్యాయామ విద్యా విభాగం.తెలుగు విభాగశే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నేటి యువ క్రీడాకారులు ధ్యాన్చంద్ జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో క్రమశిక్షణతో పట్టుదలతో నిత్య సాధన చేస్తే తప్పక సఫలీకృతులు అవుతారని సూచించారు. అలాగే దేశభాషలందు తెలుగు లెస్స అని మాతృభాష అమ్మ తినిపించే గోరుముద్ద అంత రుచిగా ఉంటుందని తేనెలూరే తెలుగు భాషకు అంతటి ఘనతను వ్యవహారిక శైలితో తెప్పించిన గిడుగు రామ్మూర్తి తెలుగు జాతి ఆణిముత్యమని కొనియాడారు.అంతకు ముందు కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ కలిసి మేజర్ ధ్యాన్చంద్, గిడుగు రామ్మూర్తిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యాయామ ఉపాధ్యాయులు భాషా నరసింహులు మేజర్ ధ్యాన్చన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించగా.. పాఠశాల తెలుగు ఉపాధ్యాయినీ కుమారమ్మ గిడుగు రామ్మూర్తి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడాశీశాల్లో పోటీలను నిర్వహించారు.



# జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతపరచాలి

**విజయవంతమైన రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశం (ఏజీఎం)**

**రక్తదానం, అవయవదానం, ఆరోగ్య సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి**

**పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు రెడ్‌క్రాస్ సంస్థతో భాగస్వామ్యం కావాలి : జిల్లా కలెక్టర్ శ్రీమతి . రాజకుమారి గణియా**

**సమాజ సేవలో రెడ్ క్రాస్ సొసైటీ పాత్ర కీలకమైంది**

**రెడ్ క్రాస్ సంస్థలో సేవలందించిన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ**

**నిరాశ్రయులకు హోమ్ లెస్ సెంటర్లు, పోలీస్ సిబ్బందికి రెగ్యులర్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి : జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్**







**నంద్యాల బ్యూరో, ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి, ప్రజలకు మెరుగైన మానవతా సేవలు అందించే దిశగా ముమ్మరంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. శనివారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి వార్షిక సర్వ సభ్య సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా, జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీ ఎస్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన జిల్లా గా ఏర్పడిన సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీకి సొంత భవనం, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ వంటి మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి నుంచి ప్రస్తుతం అనేక సేవలను అందించే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు.

వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పాత జపాన్ ప్రాజెక్టు భవనాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించి, అవసరమైన ఆధునీకరణ పనులు చేపట్టి సొంత భవనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ఫ్రీజర్లు, ఏసీలు, ల్యాబ్ టెక్నీషియన్ తదితర సదుపాయాలతో బ్లడ్ స్టోరేజ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానంపై యువత, మహిళల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.రెడ్‌క్రాస్ భవనానికి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు ఎన్ ఇ డి సి ఏ పి మార్గదర్శకత్వంలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలకు తక్కువ ధరలకు మందులు అందుబాటులో ఉండేలా జి జి హెచ్ ఆవరణలో స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తల సహకారంతో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. డోన్, శ్రీశైలం ప్రాంతాలతో పాటు ఎన్ హెచ్-40, ఎన్ హెచ్0-340జ జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ కొత్తగా బ్లడ్ స్టోరేజ్ యూనిట్లు, జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, అవయవదాన ప్రాముఖ్యతపై విస్తృత అవగాహనకల్పించాలన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో కుటుంబాలకు అవయవదానం ద్వారా లభించిన ప్రయోజనాలతో పాటు ప్రభుత్వ బీమా పథకం ద్వారా సుమారు రూ.1 కోటి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అన్నారు.రైల్వే స్టేషన్ పరిసరాల్లోని నిరాశ్రయులు, యాచకులకు ఆశ్రయం కల్పించేందుకు మెప్మా, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నైట్ షెల్టర్లను రెడ్‌క్రాస్ పర్యవేక్షణలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు సభ్యత్వాలను పెంచాలని, జిల్లాలోని పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు రెడ్‌క్రాస్‌తో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడే రక్తదానం, అవయవదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, వైద్య శిబిరాలు, ఆరోగ్య సేవలు వంటి కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ మరింత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. సమాజంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మానవతా సేవా కార్యక్రమాలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తుందని తెలిపారు. రక్తదాన శిబిరాల నిర్వహణ, విపత్తుల సమయంలో బాధితులకు సహాయక చర్యలు అందించడం అత్యవసర సమయాల్లో ప్రజలకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ సంస్థ చేరువుగా ఉందన్నారు.లిరెడ్‌క్రాస్ సొసైటీకి జిల్లా కలెక్టర్ నిరంతరం ఆర్థికంగా, పరిపాలనాపరంగా అన్ని విధాలా మద్దతు, సహకారం అందిస్తున్నారని జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా యంత్రాంగం సహకారంతో నంద్యాల జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు అవకాశం ఉందన్నారు. ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా జన్ ఔషధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయనీ ఇటువంటి ప్రజా ఉపకార కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఫుట్‌పాత్‌లపై రాత్రి వేళల్లో ఆశ్రయం లేకుండా ఉంటున్న వృద్ధులు, నిరాశ్రయుల కోసం ప్రత్యేకంగా హోమ్‌లెస్ సెంటర్ (ఆశ్రయ కేంద్రం) ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవడంతో పాటు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.లిపోలీసు సిబ్బందికి రెగ్యులర్ మెడికల్ క్యాంపులులిరాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ, అనేక సందర్భాల్లో సరైన సమయానికి ఆహారం తీసుకోలేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమన్నారు.రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా వారి విధి నిర్వహణ సామర్థ్యం మరింత మెరుగుపడుతుందన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి గార్లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఎస్పీ గారు అందించిన విలువైన సలహాలు, సూచనలను తప్పకుండా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. “తక్కువ ప్రసంగాలు ఎక్కువ సేవా కార్యక్రమాలు” అనే లక్ష్యంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రెడ్‌క్రాస్ సభ్యులు, వాలంటీర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణ కుమారి గారు 2024 25 సంవత్సరాలలో 2025 26 సంవత్సరాలలో రెడ్క్రాస్కు అందిన నిధులు వాటికి పెట్టిన ఖర్చుల వివరాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి అన్నిటిని సభ్యులకు, అతిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మారుతి కుమార్, ఉస్మాన్ భాష, డాక్టర్ నిషిత రెడ్డి, యాకూబ్, సురేంద్ర, నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాల్లో రక్తదాన శిబిరాల్లో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ తదితర అవగాహన సదస్సులో పాల్గొని విశేష సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బస్సులు ఢీ - పలువురికి తీవ్ర గాయాలు

**ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు**





**శ్రీ సత్యసాయి/మడకశిర, ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్):**
మడకశిర మండలం ఆమిదాలగొంది గ్రామ సమీపంలో శనివారం కేఎస్ఆర్టీసీ బస్సు, బుల్లసముద్రంలోని సూర్య విద్యానికేతన్ పాఠశాల బస్సు ఢీకొన్నాయి. ఈ ఘటనలో విద్యార్థులు, ప్రయాణికులు, రెండు బస్సుల డ్రైవర్లు కలిపి 16 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కొంతమందిని ఇతర ఆసుపత్రులకు తరలించారు.ప్రమాద విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన తీరుపై బాధితులు, గ్రామస్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. బాధితులకు అన్నివిధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.విద్యార్థులు ప్రయాణించే పాఠశాల బస్సులు, ప్రజా రవాణా వాహనాల విషయంలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని గుండుమల సూచించారు. కేఎస్ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు నిర్ణీత వేగంలోనే నడపాలని, అతివేగం వల్ల ప్రమాదాల ముప్పు ఉంటుందని పేర్కొన్నారు. డిపో మేనేజర్లు, సంబంధిత అధికారులు డ్రైవర్లకు వేగ నియంత్రణ, రహదారి భద్రతపై స్పష్టమైన సూచనలు ఇవ్వాలని కోరారు. మడకశిర ప్రాంతంలో గతంలోనూ కేఎస్ఆర్టీసీ బస్సులకు సంబంధించి ప్రమాదాలు జరిగినందున భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బస్సు ఫిట్‌నెస్, డ్రైవర్ నైపుణ్యం, వాహనాల వేగ నియంత్రణ తదితర వాటిని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచించారు. తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన కోరారు.కార్యక్రమంలో మడకశిర ఆర్డీవో, తహసీల్దార్, ఎంఈవో, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ డైరెక్టర్ భక్తర్‌సాబ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహరాజు, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, కాంట్రాక్టర్ బాబు, మంజునాథ్, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన

**గుత్తి, ఆగస్టు 29:( రిపబ్లిక్ న్యూస్ )**



పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ పుణ్యవతి సూచించారు. గుత్తి మండలం తురకపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలకు హక్కులు, బాధ్యతలపై వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రజా సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. హక్కులకు భంగం కలిగితే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ హనుమంత ప్రసాద్ వీఆర్వో కిషోర్ గ్రామస్థులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన మూలమలుపు

**సారు జర జాగ్రత్త**



**హత్నూర :29 ఆగస్టు 26(రిపబ్లిక్ న్యూస్ )**
హత్నూర మండలం నుండి బడశీపేట్ మరియు పన్యాల గ్రామానికి వెళ్లే దారిలో కొల్టిఫామ్ దగ్గరలో వున్నా మూలమలుపు చాలా ప్రమాదకరంగా మారింది ఉదయం ఏడు గంట్టల నుండి తొమ్మిది గంట్టల వరకు స్కూల్ పిల్లల బస్సులు మరియు గౌర్నమెంట్ టీచర్స్ వెకిల్స్ కూడా అలాగే పన్యాల నుండి దౌల్తాబాద్ వెళ్లే ద్విచక్ర వాహనాలు చాలా తిరుగుతూ ఉంట్టాయి ఈ మూలమలుపు దగ్గర ఇప్పటి వరకు చాలా ప్రమాదాలు జరిగాయి ఎ యొక్క నాయకులు గాని స్పందిచలేరు ఇప్పటికైనా ప్రాణ నష్టాలు జరగక ముందే జాగ్రత్త పడి రోడ్డు ప్రక్కన వున్నా పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామ పెద్దలను కోరుచున్నాము.

# నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాలి

**రాష్ట్ర సగటు కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు**

**ధరల నియంత్రణకు అధికారుల బృందాలతో నిరంతర తనిఖీలు -జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, రాష్ట్ర సగటు ధరలకు అనుగుణంగా లేదా అంతకంటే తక్కువ ధరలకు వినియోగదారులకు సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను, వ్యాపారులను ఆదేశించారు. రాష్ట్ర సగటు కంటే అధిక ధరలకు నిత్యావసర వస్తువులను విక్రయిస్తే నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు.

కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు, హోల్‌సేల్ రైస్ అసోసియేషన్, రిటైల్ అసోసియేషన్ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ధరల పరిస్థితిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా నూరుల్ ఖమర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువుల విషయంలో రైతులు, వినియోగదారుల ప్రయోజనాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ధరలు అకస్మాత్తుగా తగ్గితే రైతులు నష్టపోయే అవకాశం ఉందని, అధికంగా పెరిగితే వినియోగదారులపై అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు లేకుండా స్థిరత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాధారణ మార్కెట్ పరిస్థితులకు మించి అసాధారణంగా పెరిగిన ధరలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పెద్ద నగరాల్లో రవాణా, అద్దెలు, నిర్వహణ వ్యయాల కారణంగా కొంత ధరల వ్యత్యాసం ఉండవచ్చని, అయితే కర్నూలు జిల్లాలో రాష్ట్ర సగటు కంటే అధిక ధరలకు నిత్యావసర వస్తువులను విక్రయించడం సమంజసం కాదన్నారు. సరుకుల కొనుగోలు ధరకు అనుగుణంగా సహేతుకమైన మార్జిన్ మాత్రమే తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు.

బియ్యం, కందిపప్పు, చక్కెర, సన్‌ఫ్లవర్ ఆయిల్ తదితర ప్రధాన నిత్యావసర వస్తువుల హోల్‌సేల్, రిటైల్ ధరల మధ్య వ్యత్యాసాన్ని సమీక్షించి, రాష్ట్ర సగటు ధరలకు అనుగుణంగా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు పౌరసరఫరాలు, జీఎస్టీ, లీగల్ మెట్రాలజీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ధరలు అదుపులోకి రాకపోతే నిబంధనల మేరకు అవసరమైన చర్యలు, ఆంక్షలు విధిస్తామని స్పష్టం చేశారు.

**నిర్ణయించిన ధరలకే విక్రయించాలి**

ధరల నియంత్రణ కమిటీ నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే నిత్యావసర వస్తువులను వినియోగదారులకు విక్రయించాలని జాయింట్ కలెక్టర్ అసోసియేషన్ ప్రతినిధులను ఆదేశించారు. 8 నెలల పాత సూపర్ ఫైన్ నాణ్యత బియ్యం కిలో రూ.56, కందిపప్పు కిలో రూ.117, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రూ.178, పంచదార కిలో రూ.57 చొప్పున విక్రయించాలని సూచించారు.

ఇతర నిత్యావసర వస్తువులను కూడా రాష్ట్ర సగటు ధరలకు అనుగుణంగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతు బజార్లలో ఉల్లిపాయల ధరలు నియంత్రణలో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఎస్టేట్ అధికారులకు సూచించారు.

**రైతు బజార్లలో ప్రత్యేక బియ్యం కౌంటర్లు**

జిల్లాలోని సి. క్యాంప్, వెంకటరమణ కాలనీ, కొత్తపేట, ఆదోని రైతు బజార్లలో ప్రత్యేక బియ్యం కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. 8 నెలల పాత సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.52, పచ్చి బియ్యం కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.

బియ్యం నాణ్యతను ప్రయోగశాల పరీక్షల ద్వారా నిర్ధారించినట్లు తెలిపారు. ఆధార్ కార్డు ఆధారంగా ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా 10 కిలోల బియ్యం అందజేస్తామని పేర్కొంటూ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణమూర్తి, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీరాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ సహాయ సంచాల కులు వైద్యనాథ్ కి సన్మానం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్ )**సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు) డాక్టర్ వైద్యనాథ్ గారు, సివిల్ సప్లైస్ విసిలెన్స్ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ సామ్రాట్ గోవర్ధన్ గారు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సూపర్ ఇంటెండెంట్ ఎస్. శాంతకుమార్ గారు, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్‌సుందర్ గారు, సీనియర్ అసిస్టెంట్ ముఖీమ్‌బేగం గారు, జూనియర్ అసిస్టెంట్ రాజు గారు, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూజూ) బి. శ్రీకాంత్ గారు, మరియు అగ్రికల్చర్ విద్యార్థి త్రీనాథ్ పాల్గొన్న ఈ అవగాహన సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి ఎంతో గర్వకారణం.ఈ పరస్పర చర్చా కార్యక్రమంలో, డాక్టర్ వైద్యనాథ్ గారు వ్యవసాయ శాఖ పనితీరు గురించి అమూల్యమైన సమాచారాన్ని పంచుకున్నారు. అలాగే యువ వ్యవసాయ నిపుణులకు అందుబాటులో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో ప్రభుత్వ పథకాలు, క్షేత్రస్థాయి వినూత్న ఆలోచనలు మరియు ఆధునిక సాగు పద్ధతుల పాత్రను ఆయన స్పష్టంగా తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉన్న అపారమైన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, నిలకడైన వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఉన్నత చదువులు, పోటీ పరీక్షలు మరియు అగ్రిటెక్ వ్యాపార రంగాల వైపు అడుగులు వేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

# లక్ష్యాల మేరకు రుణాల మంజూరులో వేగం పెంచాలి

**గృహ, విద్య, ఎంఎస్ఎంఈ, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
జిల్లాలో బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సకాలంలో సాధించాలని, ముఖ్యంగా గృహ నిర్మాణం, విద్య, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), వ్యవసాయ మౌలిక వసతులు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాల మంజూరులో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి బ్యాంకు అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బ్యాంకర్లకు సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు సంబంధించిన రుణాల మంజూరు, లక్ష్యాల సాధన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు.

విద్యా రుణాల విషయంలో బ్యాంకులు మరింత చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన విద్యార్థులకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణ రంగంలో రుణ లక్ష్య సాధన కేవలం 12.45 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి లక్ష్య సాధనను మెరుగుపరచాలని ఆదేశించారు.

వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన రుణాల పురోగతి కూడా ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రుణాల మంజూరును వేగవంతం చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో అధిక రుణ లక్ష్యాలు ఉన్నప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 49 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంకులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని వచ్చే త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

జిల్లా ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనలో ఎంఎస్ఎంఈ రంగం కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాల పంపిణీలో బ్యాంకులు చురుకుగా వ్యవహరించి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్య సాధనలో ఎస్‌బీఐ మెరుగైన పనితీరు కనబరుస్తోందని పేర్కొంటూ, ఇతర బ్యాంకులు కూడా ఎస్‌బీఐ అనుసరిస్తున్న విధానాలను, కార్యాచరణ ప్రణాళికలను అధ్యయనం చేసి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్య సాధనలో కేవలం 11 శాతం ప్రగతిలో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలాఖరుకు కనీసం 50 శాతం లక్ష్యాన్ని సాధించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు.

సాగునీటి సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పశుపోషణను ప్రత్యామ్నాయ జీవనోపాధిగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన రైతులు, లబ్ధిదారులకు పశుపోషణ యూనిట్ల ఏర్పాటుకు అధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేసి అండగా నిలవాలన్నారు. పశుసంవర్ధక యూనిట్లకు బీమా ఎంతో ముఖ్యమని, ప్రతి యూనిట్‌కు బీమా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పీఎం విశ్వకర్మ పథకం కింద పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల రుణ దరఖాస్తులను సెప్టెంబర్ నెలాఖరులోగా పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ముద్ర రుణాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

పీఎంఎఫ్ఎంఈ పథకం కింద రుణ దరఖాస్తుల తిరస్కరణలు అధికంగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తిరస్కరించిన దరఖాస్తులను ప్రత్యేకంగా పునఃపరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్న మూల కారణాలను అధికారులు, బ్యాంకర్లు గుర్తించి క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని అన్నారు.

అర్హులైన పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో కేవలం నిబంధనలకే పరిమితం కాకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

అలాగే పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సౌర విద్యుత్ పైకప్పుల ఏర్పాటును ప్రోత్సహించాలని, అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకం అమలును వేగవంతం చేసేందుకు బ్యాంకులతో సమన్వయం పెంచి లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులకు సూచించారు.సమావేశంలో ఆర్‌బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రవీంద్రబాబు, కర్నూలు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్, నాబార్డ్ డీడీఎం ఎం. సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్, కెనరా బ్యాంక్ ఆర్‌సెటీ డైరెక్టర్ పుష్ప కుమార్, కేడీసీసీ బ్యాంక్ సీఈఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబిహా పర్వీన్, పరిశ్రమల శాఖ అధికారి సంజీవ రాజు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.85 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులకు భూమిపూజ.

**ముక్కా రూపానంద రెడ్డి.**





**రైల్వేకోడూరు ఆగస్టు 29 రిపబ్లిక్ న్యూస్.**
పెనగలూరు మండలం ఓబులి, అతిగారిపల్లి, అరుంధతివాడ తదితర ప్రాంతాల రహదారుల అభివృద్ధి మెరుగుపరిచే దిశగా పలు అభివృద్ధి పనులకుశనివారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మొత్తం రూ. 1.85 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించారు.అనంతరం
ఓబిలి సత్రం నుంచి అతిగారిపల్లి శ్రీరాములు గుడి వరకు, అలాగే ఓబిలి పద్మనాభ స్వామి ఆలయం నుంచి ఓబిలి అరుంధతివాడ వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ రహదారుల నిర్మాణంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురవుతున్న రహదారి ఇబ్బందులు తగ్గి, విద్యార్థులు, రైతులు, కూలీలు, వాహనదారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు,

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు మౌలిక వసతుల సమస్యలను ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఓబిలి గ్రామం నుంచి శ్రీబలి గ్రామంలోని పటకట్ట నుంచి పెద్ద దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం,అలాగే ఓబిలి నుండి టంగుటూరు మధ్య సుమారు ఒక కిలోమీటర్ మేర లో లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఈ వంతెన నిర్మాణం ఎంతో అవసరమని ప్రజలు వివరించారు.

అదేవిధంగా జతారాంపల్లి ఎగువ ప్రాంతం నుంచి ఓదేప్రవరవల్లి దిగువ ప్రాంతం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యం మెరుగుపడితే విద్యార్థులు, రైతులు, కూలీలు, ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

ముస్లిం సోదర సోదరీమణుల సౌకర్యార్థం షాదీఖానా నిర్మాణం చేపట్టాలని, స్మశానవాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కూడా స్థానికులు విజ్ఞప్తి చేశారు.

ప్రజల విజ్ఞప్తులను ముక్కా రూపానంద రెడ్డి సానుకూలంగా విని, ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి







**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్)**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుంచి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు.

అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

ఈ క్రమంలో లిజిల్లా కలెక్టర్ వివరిస్తూ.. జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సీఈఓకు, కలెక్టర్ వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ ఆర్డీవో రమదేవి, ఎలక్షన్ సూపరిండెంట్ గఫార్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధ్వర్యంలో డ్రోన్ సహాయంతో నానో యూరియా నానో డి.ఎ.పి వినియోగంపై క్షేత్ర ప్రదర్శన.



**మల్లాపూర్ ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో వ్యవసాయ శాఖ –వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో డ్రోన్ సహాయంతో నానో యూరియా – నానో డి ఎ పి వినియోగంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ సంప్రదాయ స్ప్రేయర్ ల ఒక ఎకరానికి 200 లీటర్ల నీరు అవసరం అయితే డ్రోన్ ద్వారా ఒక ఎకరానికి 10 లీటర్ల నీరు మాత్రమే సరిపోతాయని,మందు పనితీరు కూడా సమర్థవంతంగా ఉంటుందని రైతులు డ్రోన్ ద్వారా నానో యూరియా,డి ఎ పి పిచికారి చేసి లబ్ది పొందాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గణవేణి నందిని, విస్తరణ అధికారి వంశీ, కారోబార్ సుధాకర్ వార్డు సభ్యులు కలసాని రాజన్న, కత్తి నరేష్ , రైతులు సురకంటి శ్రీనివాస్, నల్ల రాజేశం, సామ లక్పతి రెడ్డి, గనవేని మల్లేష్ యాదవ్, పన్నాల శేఖర్, నిమ్మల రాజు, నేరేళ్ల గంగారం తదితరులు పాల్గొన్నారు

# శివాజీ సేన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బుస మధు



**మల్లాపూర్ ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**
ఛత్రపతి శివాజీ సేన జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బుస మధును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తోట మధుకర్ తెలిపారు. తెలంగాణలో జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు శివాజీ సేనను మరింత బలోపేతం చేసే బాధ్యతలను మధు కు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు బుస మధు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు తోట మధుకర్ కు, తన నియామకానికి సహకరించిన శివాజీ సేన నాయకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పదవిగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేస్తానన్నారు. శివాజీ సేనను బలోపేతం చేయడంలో ముందుంటానని మధు తెలిపారు. బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## : ఎమ్మెల్యే అరవ శ్రీధర్.

## సెప్టెంబర్ 2న జనసేన పార్టీ యువజన విభాగం ప్రారంభం.



**రైల్వే కోడూరు ఆగస్టు 29 రిపబ్లిక్ న్యూస్.**
జనసేన పార్టీ అధినేత ఆదేశాలమేరకు,
జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ అధిష్టానం సూచనలు, ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు,పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్దేశించిన ప్రణాళికను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, మండలంలో పార్టీ బలాబలాలను అంచనా వేసుకుని, స్థానిక సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు.సెప్టెంబర్ 2న జనసేన అధినేత, జన్మదినం సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో జనసేన యువజన విభాగాన్ని ప్రారంభించనున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించిందని తెలియజేశారు.

యువత, మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ పార్టీ నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, జనసేన పార్టీ బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చాటేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కోరారు.పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా క్రమశిక్షణతో, సమష్టిగా పనిచేసి విజయానికి కృషి చేయాలని ఆయన నాయకులు, జనసైనికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా బిజెపి (రెబెల్) నేతల అంతర్గత సమావేశం

**మల్లాపూర్ ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో బిజెపి నేతలు యం.పి అరవింద్ కి వ్యతిరేకంగా సమావేశం అయినట్టు సమాచారం. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముఖ్య నేతలు, పలు మండలాల తాజా, మాజీ అధ్యక్షులు పాల్గొన్నట్టు సమాచారం. యంపి అరవింద్ కి వ్యతిరేకంగానే ఈ సమావేశం జరిగినట్టు వినికిడి. మల్లాపూర్ మండలం సాతారం, రేగుంట గ్రామల మధ్యలో ఉన్న ఒక నాయకుడి ఫాంహౌస్ లో ఈ రహస్య సమావేశం జరిగినట్టు సమాచారం. ఈ సమావేశంలో షుమారు రెండు వందల మందికిపైగా పాల్గొన్నట్టు వినికిడి. ఇంతకీ ఈ సమావేశంలో ఏమ్ చర్చించారు అనేది మాత్రం ఇప్పటికీ సస్పెన్స్ గ మాత్రం మిగిలిపోయింది.

# రాయికల్ మున్సిపాలిటీ అనుమతి లేకుండా ఏదైనా నిర్మిస్తే కూల్చివేత కమిషనర్ మనోహర్ గౌడ్



**రాయికల్ మండలం ఆగస్టు,29 రిపబ్లిక్ న్యూస్**
జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో ముందస్తు అనుమతి లేకుండా భవనాలు నిర్మిస్తే కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ హెచ్చరించారు శనివారం రాయికల్లో ఆయన మాట్లాడుతూ.. నిర్మాణాలకు కనీసం 30 అడుగుల రోడ్డు ఉండాలన్నారు, నిబంధనలు ఉల్లంఘిస్తే మున్సిపల్ చట్టం –2019, సెక్షన్–174 కింద కట్టిన చర్యలు తప్పవన్నారు, నిర్మాణదారులు విధిగా మున్సిపల్ కార్యాలయంలో అనుమతులు పొందాలని మనోహర్ గౌడ్ కోరారు

# భూపతిపూర్ రాజేష్,108 అత్యవసర సేవకు ఆటంకం రాయికల్ పోలీసులకు ఫిర్యాదు



**రాయికల్ మండలం ఆగస్టు,29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజేష్ పలుమార్లు 108 అత్యవసర సేవకు అనవసరంగా కాల్స్ చేసి సేవలకు భంగం కలిగిస్తున్నట్లు అధికారులు తెలిపారు, ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినప్పటికీ శనివారం ఉదయం మరోసారి 108కి కాల్ చేయడంతో జగిత్యాల జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ భూమా నాగేందర్ ఆదేశాల మేరకు ఈఎంటి మల్లేష్ రాయికల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు ఈ విషయమై మల్లేష్ మాట్లాడుతూ అత్యవసర సేవలకు ఉపయోగించే మాలాంటి సిబ్బందిని విధులకు ఆటంకం కల్పిస్తున్నాడని అని అన్నారు రాజేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు

# అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి ( రక్షాబంధన్)

## రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ చెల్లి అనురాధ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 29( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ మండలం నాగలాపురం గ్రామం చెందిన అనురాధ చెల్లి తన అన్నయ్య రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియపరచిన సందర్భంగా మాట్లాడుతూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ప్రేమానురాగాలతో కుటుంబంలో అందరితో కలిసిమెలిసి ఉండే ఒక పండగ వాతావరణాన్ని కల్పించే సందర్భమే రాఖీ పౌర్ణమి ఈ యొక్క రాఖీ పౌర్ణమి సందర్భంగా నాకు కట్టిన రాఖిని గుర్తు చేసుకుంటూ మరెన్నో జీవితాంతం మంచి మనసుతో కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉంటూ ఇలాంటి పండగలు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆశీర్వదించారు

# ఇందిరానగర్ లో 15 ఏళ్లుగా ఇంటి నెంబర్లు ఇవ్వని మునిసిపల్ అధికారులు కలెక్టర్ చొరవతో ఇంటి నెంబర్లు ఇచ్చిన మునిసిపల్ అధికారులు కలెక్టర్ మునిసిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి




**రాయికల్ మండలం ఆగస్టు,29( రిపబ్లిక్ న్యూస్)**
నిరుపేదలు15 ఏళ్లుగా ఇంటి నెంబర్ల కోసం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ఇందిరా కాలనీ వారు ఎదురుచూపులు ఈ విషయమై జగిత్యాల్ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రం ద్వారా స్పందించిన కలెక్టర్ వారికి ఇంటి నెంబర్ ఇవ్వడం సంతోషకరమైన విషయం ఈ విషయంలో కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి హర్షం వెలిబుచ్చారు గతంలో పలు దినపత్రికలలో ప్రజావాణి ద్వారా ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ప్రకటనలో తెలిపాడు పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీ సుమారు 20 నుంచి 30 మందికి ఇంటి నెంబర్లు కేటాయించినందుకు కలెక్టర్ కి అలాగే రాయికల్ మున్సిపల్ కమిషనర్ కి చైర్మన్ కి కౌన్సిలర్ కి కృతజ్ఞతలు రాజమౌళి తెలిపారు
ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆదాయ నివాస ధ్రువపత్రాలకు ప్రభుత్వ ఇతర ప్రభుత్వ సేవల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనుకూలం జరిగిందని ఆడెపు రాజమౌళి ఆనందం వ్యక్తం పరిచారు

# మతాలు వేరైనా రక్షాబంధన్ తో అన్నా చెల్లెల అనుబంధాన్ని నిర్వర్తించిన మున్నా,సరిత

**రాయికల్ మండలం ఆగస్టు,29( రిపబ్లిక్ న్యూస్)**
మనుషులంతా ఒక్కటే అని నిరూపించిన మతాలు వేరైనా ప్రేమ ఆప్యాయతలకు హద్దులేవని అన్నాచెల్లెల అనుబంధాన్ని సరిత మున్నా రాఖీ బంధము తో చాటుతుంది జగిత్యాల జిల్లా రాయికల్ కు చెందిన ముస్లిం మతస్థుడు మున్నా వర్షకు సోదరి సరిత చిన్ననాటి నుంచి ప్రతి రాఖీ పండుగకు రాఖీ కడుతున్నారు. ఎతా కొనసాగుతున్న ఈ ఆత్మీయ బంధం మతసామరస్యానికి సోదర భావానికి ప్రతికగా నిలుస్తుంది ప్రేమకు మతంతో సంబంధం లేదని చాటుతూ విరు ఆదర్శంగా నిలుస్తున్నారు



# రాయికల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా,తెలుగు భాష దినోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం





**రాయికల్ మండలం ఆగస్టు 29( రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ క్రీడా,తెలుగు భాష దినోత్సవాల సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను,తెలుగు పండితులను శాలువా మెమొంటోలతో సన్మానించారు. అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్, దాసరి గంగాధర్,బందెల శ్రీనివాస్, తాటిపాముల శ్యామ్, దేవేందర్ల సహకారంతొ పదిహేను వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్,కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన చంద్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాం .ధ్యాన చంద్ ప్రతిభావంతులు మైదానంలో మెరువాలన్న మనలాంటి విద్యార్థులు మెరుగుపడాలన్న మూల స్తంభం వ్యాయామ ఉపాధ్యాయులు ఎండానక వాననక మనతో నిలబడి క్రీడా విద్యార్థులు ప్రతిభను గుర్తించి ఛాంపియన్లుగా మార్చడానికి వారు పడే శ్రమ అమూల్యమైనవని అన్నారు.తెలుగు భాష ప్రాముఖ్యత తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయులు పుర్రె రమేష్,తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తదితరులను సన్మానించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్ ట్రెజరర్ మురళి గౌడ్ మ్యకల రమేష్ బత్తిని భూమయ్య దాసరి గంగాధర్ మచ్చ శేఖర్ ఆడెపూ రాంప్రసాద్ కురుమ సుదర్శన్ రెడ్డి బాలే నిఖిల్ సాంబార్ శ్రీను పులి రమేష్ సామల సత్యనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు

# రాయికల్ శ్రీ సరస్వతీ శిశు మందిరం పునర్ నిర్మాణానికి విద్యా సేవకు చేయూత- కురుమ పెద్దమల్లారెడ్డి 20,016 రూపాయలు సహాయం





**రాయికల్ మండలం ఆగస్టు,29( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో శ్రీ సరస్వతీ శిశు మందిరం అభివృద్ధికి కూర్మ పెద్ద మల్లారెడ్డి ₹20,116/- విరాళంగా (భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు) శ్రీ బోడగం మోహన్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కడుకుంట్ల ప్రభాకర్ మాట్లాడుతూ మన సంస్కృతి మన సనాతనం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివే విద్యార్థులకు సంస్కృతంగా సనాతన ధర్మాన్ని సంస్కృతిని నేర్పడడంలో ఒక సరస్వతి శిశు మందిర్ పాఠశాలలోనే జరుగుతుంది, పూర్వ విద్యార్థులు సనాతన ధర్మాన్ని కాపాడే నాయకులు ప్రజలు తోచిన విధంగా శిశు మందిర్ పాఠశాల పునర్విపారానికి సాహాయపడగలరని కోరారు ఈ కార్యక్రమంలో గాజంగి అశోక్ , బొమ్మ కంటి గోపాల్ జీ, కడకుంట్ల ప్రభాకర్ , బూర్ల రాజ గంగారం, మామిడాల లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.విద్యా సంస్థ అభివృద్ధికి అందించిన ఈ విలువైన సహాయానికి శ్రీ సరస్వతీ శిశు మందిరం కార్యవర్గం తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలువిద్యార్థుల అభివృద్ధే మా లక్ష్యం మీ సహకారమే మా బలం.

# బోర్నపల్లి గంగపై ఇసుక మాఫియా కన్ను!

**రాయికల్ మండలం ఆగస్టు 29 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గంగనుండి పెద్ద టిప్పర్లు ఇసుకను తరలిస్తున్నారని ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి భారీగా వాహనాలతో ఇసుక తరలింపు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు, గంగనుండి ఇసుకను తరలించేందుకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా? అనుమతులు ఉంటే ఎంత మేరకు తవ్వకాలను అనుమతి ఇచ్చారు? నిర్దిష్ట ప్రాంతం, పరిమితులకు మించి ఇసుక తరలిస్తున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

**భారీ టిప్పర్లు.. భారీ అనుమానాలు!**
చిన్న వాహనాలతో కాకుండా భార్య టిప్పర్ల ద్వారా




ఇసుక తరలిస్తుండడంతో ఈ వ్యవహారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు, ఇసుక రవాణా జరుగుతున్న ప్రాంతాలను రెవెన్యూ, మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు, బోర్నపల్లి గంగనుండి ఇసుక తరలింపు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, అక్రమ రవాణా జరుగుతున్నట్లు తేలితే వాహనాలను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు, బోర్నపల్లి గంగలో ఇసుక తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి అనుమతులు- పర్మిట్లు పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రాయికల్ 6 వార్డులో దోమలు ఎక్కువా ఉండడంతో మునిసిపల్ సిబ్బందితో శానిటేషన్ స్ప్రే చేస్తున్న ఆరో వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక రాము





**రాయికల్ మండలం ఆగస్టు,29( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ 6వ వార్డులో వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ఉండడం ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు దోమలు నిల్వ ఉండకుండా డ్రైనేజీలపై శానిటేషన్ స్ప్రే చేయిస్తున్న 6వ వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక రాము 6వ వార్డ్ అభివృద్ధి దేయంగా నిరంతరం కృషి చేస్తున్న కౌన్సిలర్ ని 6వ వార్డు ప్రజలుఅభినందించారు...

# బాల్య వివాహాలపై అవగాహన శక్తి ఆప్ పై అవగాహన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
కల్లూరు గ్రామం కల్లూరు మండలం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు డి సి హుస్సేన్ ప్రిన్సిపాల్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై మరియు శక్తి ఆప్ పై మరియు వన్ స్టాప్ సెంటర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మహబూబ్ ఖాన్ హెడ్ కానిస్టేబుల్ వారు మాట్లాడుతూ శక్తి యాప్ అనేది ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలి అలాగే ఎందుకంటే మీరు ఏదైనా ఆపదలో ఉంటే మిమ్మల్ని రక్షించుకోవడానికి ఈ యాప్ చాలా అవసరం అవుతుంది మీరు తెలియని ప్రదేశాలకు వెళ్ళినప్పుడు ఆటో ఎక్కిన ట్యాక్స్ ఎక్కిన మీరు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నారు అందులో టైప్ చేసి పంపిస్తే మీరు సురక్షితంగా మీ గృహానికి చేరుకునేంతవరకు శక్తి టీం వారు మీ వాహనాన్ని గమనిస్తూనే ఉంటారు కాబట్టి ఈ శక్తి ఆప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవలెను అని సూచించారు అలాగే పోలీస్ ఎమర్జెన్సీ 112 ఉమెన్ హెల్ప్ లైన్ 181 చైల్డ్ హెల్ప్ లైన్1098 సైబర్ హెల్ప్ లైన్ 1930 ఆంటీ డ్రగ్స్ 1972 హెల్ప్ లైన్ ల గురించి క్లుప్తంగా వివరించారు అందరి మొబైల్లో ఈ హెల్ప్ లైన్ ను ప్రతి ఒక్కరూ నోట్ చేసుకోవాలి ఎందుకంటే ప్రస్తుత కాలంలో ఎప్పుడు ఎక్కడ ఏ అవసరం వస్తుందో మనకు తెలియని పరిస్థితి ఉంది కాబట్టి ఈ హెల్ప్ లైన్ లు మీకు అవసరం పడకపోవచ్చు కానీ మీ ఫ్రెండ్స్ కు మీ అక్కకు మీ చెల్లికి




అమ్మకో అవసరం పడవచ్చు కాబట్టి ఈ హెల్ప్ లైన్ లను అందరూ కూడా గుర్తుపెట్టుకోండి అని పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది
రేష్మ గారు పారామెడికల్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ప్రతి జిల్లాలలో గవర్నమెంట్ హాస్పిటల్ హెడ్ క్వార్టర్ నందు ఈ యొక్క వన్ స్టాప్ సెంటర్ ఉంటుంది ఉమెన్స్ కి కావచ్చు ఆడపిల్లలకి కావచ్చు టెంపర్ వరి షెల్టర్ ఇక్కడ ఇవ్వబడుతుంది కాబట్టి రాత్రి వేళలో మీరు బస్టాండ్లలో రైల్వే స్టేషన్లలో నిద్రించకండి వన్ స్టాప్ సెంటర్ కి టోల్ ఫ్రీ నెంబర్ 181 కాల్ చేసి సమాచారం ఇచ్చిన లేదా మీరే స్వయంగా వచ్చిన మీకు ఏ వన్ స్టాప్ సెంటర్ నందు షెల్టర్ ఇవ్వడం జరుగుతుంది మరుసటి రోజు సురక్షితంగా మీ గృహానికి వెళ్లవచ్చు అని క్లుప్తంగా వివరించడం జరిగింది
( బి బి ఏ) కోనేరు స్వచ్ఛంద సంస్థ మునిస్వామి వారు



మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహ నికి అర్హులు లేనియెడల 18 సంవత్సరాలు లోపు అమ్మాయికి వివాహం చేసినట్లయితే చట్టపరంగా వివాహానికి హాజరైన బంధువులు పెళ్లి నిర్వహణ మద్దతుదారులు కళ్యాణ మండపం వారు డెకరేషన్ వారు వంటవారు అందరికీ కూడా శిక్ష అర్హులు తల్లిదండ్రులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానం విధించును ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిసి హుస్సేన్ ప్రిన్సిపాల్ శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ ఖాన్ కానిస్టేబుల్ భాస్కర్ వన్ స్టాప్ సెంటర్ రేష్మ పారామెడికల్ జోష్ణ కేస్ వర్కర్ బి బి ఏ కోనేరు ఎన్జీవో మునిస్వామి సీనియర్ ఏరియా కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సల్మాన్ రాజ్ పుట్టినరోజు వేడుకలు





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 29( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ మండలం నాదులాపూర్ గ్రామం సల్మాన్ రాజ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండాలని కుటుంబ సభ్యులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# మమతల వనిత .. పల్లె ఉమా

**ఆమె సేవలు చిరస్మరణీయం**
**సేవా ఊపిరిగా సమాజమే దేవాలయంగా**
**వేలాది జీవితాల్లో వెలుగులు నింపిన అమృతమూర్తి**
**అనురాగ దేవతకు కుటుంబం ఘన నివాళి**
**పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం**


పల్లె వారసులతో కుటుంబ సమేతంగా ఉన్న చిత్రం

**అనంతపురం బ్యూరో రిపబ్లిక్ న్యూస్**
కొందరి జీవితాలు కాలంతో పాటు సాగిపోతాయి..
మరి కొందరి జీవితాలు కాలం గడిచేకొద్దీ మరింతగా గుర్తుకొస్తాయి. అలాంటి అరుదైన వ్యక్తిత్వమే స్వర్గీయ పల్లె ఉమ. సామాన్య గృహిణిగా జీవితాన్ని ప్రారంభించి కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే సమాజం పట్ల తనకున్న బాధ్యతను మరువకుండా అడుగులు వేసిన ఆమె సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం విద్యార్థులకు చేయూతనివ్వడం మహిళలకు భరోసా కల్పించడం.. పేద కుటుంబాల కష్టాలను తన కష్టాలుగా భావించడం ఆమె జీవితంలో భాగమయ్యాయి.

### కుటుంబానికి అండగా.. ప్రజలకు ఆత్మీయంగా

ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి రాజకీయ ప్రస్థానంలో పల్లె ఉమ పాత్ర ఎంతో ప్రత్యేకమైనది. కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ భర్తకు నైతికంగా, మానసికంగా అండగా నిలిచారు. రాజకీయ జీవితంలో ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, వారికి అందుబాటులో ఉండటం ఎంత ముఖ్యమో ఆమె కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చారు. ప్రజా జీవితంలో ఉన్న కుటుంబానికి వచ్చే ప్రతి బాధ్యతను తన బాధ్యతగానే స్వీకరించారు. అనంతపురంలోని ప్రముఖ విద్యాసంస్థలైన బాలాజీ విద్యా సంస్థలు (ఎస్ బి ఈ ఎస్ ) నిర్వహణలో పల్లె ఉమ కీలక పాత్ర పోషించారు. విద్యతో ఒక కుటుంబాన్ని, ఒక తరాన్ని, ఒక సమాజాన్ని మార్చగల శక్తి అని ఆమె విశ్వసించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా వసతులు, క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతమైన నిర్వాహకురాలిగా తన ప్రత్యేకతను చాటుకున్నారు. విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారికి అవసరమైన సహకారం అందించడం పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపేవారు.

### పేదల పక్షాన.. మహిళలకు అండగా

సమాజంలోని వెనుకబడిన వర్గాలు, పేద కుటుంబాలు,


మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ.శే శ్రీమతి పల్లె ఉమా గత మధుర జ్ఞాపకాల చిత్రం

మహిళలు, విద్యార్థుల కోసం పల్లె ఉమ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఆమె మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచాయి. సాయం కోసం వచ్చిన వారిని ఖాళీ చేతులతో పంపకూడదనే .. తనవంతు సహకారం అందించేవారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా, విద్యార్థులకు విద్యాపరంగా తోడ్పాటును అందిస్తూ ఎంతోమందికి అండగా నిలిచారు.

### ఆకస్మిక మరణం.. తీరని లోటు

2018 ఆగస్టు 30న పల్లె ఉమ ఆకస్మికంగా కన్నుమూయడం కుటుంబ సభ్యులతో పాటు ఆమెను అభిమానించే వేలాది మందిని తీవ్ర విషాదంలో ముంచింది.
ఆమె మరణం పల్లె కుటుంబానికే కాదు.. ఆమె సేవలను ప్రత్యక్షంగా పొందిన అనేక కుటుంబాలకు కూడా తీరని లోటు. పల్లె ఉమ సేవా స్ఫూర్తిని కొనసాగించేందుకు ఆమె కుటుంబ సభ్యులు శ్రీ పల్లె ఉమా మెమోరియల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. ఆమె ఆశయాలను ఆచరణలో కొనసాగించాలనే సంకల్పంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి అందించడం, స్కాలర్‌షిప్‌ల ద్వారా ప్రోత్సహించడం, అవసరమైన వారికి విద్యా వసతుల్లో సహకారం అందించడం వంటి కార్యక్రమాల ద్వారా అనేక కుటుంబాలకు చేయూత అందుతోంది. ఒకప్పుడు పల్లె ఉమ స్వయంగా చేసిన సేవ.. నేడు ఆమె పేరుతో ఒక నిరంతర సేవా ప్రవాహంగా కొనసాగుతోంది.

### వేలాది విద్యార్థుల్లో.. ఆమె చిరునవ్వు

ఒక పేద కుటుంబానికి అందించిన చేయూత.. ఆ కుటుంబంలో ఒక కొత్త ఆశకు కారణం కావచ్చు.
అలాంటి సహాయాలే కలిసి ఎన్నో జీవితాల్లో పెద్ద మార్పును తీసుకువస్తాయి. పల్లె ఉమ గారి సేవా తత్వం కూడా ఇదే. ఆమె జ్ఞాపకార్థం జరుగుతున్న సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఎదగాలని కోరుకోవడమే ఆమెకు నిజమైన నివాళిగా కుటుంబ సభ్యులు, అభిమానులు భావిస్తున్నారు.

### ఆణిముత్యాల వనితగా.. అమృతమూర్తిగా..

నిష్కళంకమైన వ్యక్తిత్వం.. ఆత్మీయమైన మాటతీరు.. ఆప్యాయమైన మనసు.. సేవ చేయాలనే తపన.. ఇవన్నీ కలగలిసిన పల్లె ఉమ గారిని అభిమానులు ప్రేమతో ఆణిముత్యాల వనిత అమృతమూర్తిగా స్మరించుకుంటున్నారు. ఆమె జీవితాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. పదవులు, హోదాలు, ఆస్తులు కాదు.. ఆమెకు పరిచయమైన మనుషులు,


కీ.శే స్వర్గీయ పల్లె ఉమా

ఆమె వల్ల లబ్ధి పొందిన కుటుంబాలు, ఆమె చూపిన మానవత్వమే కనిపిస్తుంది. అందుకే పల్లె ఉమ గారి జ్ఞాపకం ఒక స్ఫూర్తిదాయక జీవితం. ఆమె లేకపోయినా.. ఆమె ఆశయాలు సేవా స్ఫూర్తి కొనసాగుతోంది.
ఆమె పేరు మీద వెలుగుతున్న ఎన్నో జీవితాల్లో ఆమె జ్ఞాపకం చిరునవ్వులు చిందిస్తోంది. అందుకే ఆణిముత్యాల వనిత.. పల్లె ఉమ. సేవా కార్యక్రమాల్లో జీవిస్తున్న అమృతమూర్తి.

### అనురాగ దేవతకు వినమ్ర నివాళి..

పల్లె ఉమా వ్యక్తిత్వంలో అనురాగానికి ప్రత్యేక స్థానం ఉంది. బంధుత్వాలకతీతంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే గుణం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. ఆమెతో ముడిపడిన ప్రతి జ్ఞాపకం కుటుంబ సభ్యులకు ఒక మధురానుభూతి. సేవా దృక్పథంతో ఆమె అందించిన సేవలు కుటుంబ సభ్యుల మనసుల్లో పదిలంగా ఉన్నాయి. ఆమె విలువలను ముందుకు సాగిరమస్తూ కుటుంబం ముందుకు సాగుతూనే ఉన్నారు.

### ఆమె ఆశయాలే వారసత్వంగా కొనసాగుతూ..

పల్లె ఉమా జీవితంలో చూపిన విలువలను భవిష్యత్ తరాలకు అందించడమే ఆమెకు ఇచ్చే గొప్ప గౌరవమని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఆమె కలలు, ఆశయాలు తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెబుతున్నారు. ఆమె చూపిన బాటలోనే ముందుకు సాగుతాం.. ఆమె ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్తాం అని కుటుంబ సభ్యుల సంకల్పం.. ఆమెపై వారికున్న అపారమైన అభిమానానికి నిలువెత్తు నిదర్శనం.

### ఆమె ఎప్పటికీ ఆప్యాయతకు ప్రతిరూపం

పలువురికి మార్గదర్శకంగా పల్లె ఉమా ధారపోసిన వెలుగులే వెన్నంటి ఉంటాయి. పల్లె ఉమా జ్ఞాపకాలు కూడా అలాంటి వెలుగులే.. ఆమెను ప్రేమించిన కుటుంబానికి ఆమె ఎప్పటికీ ఆప్యాయతకు ప్రతిరూపం. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లే ప్రతి అడుగుకూ స్ఫూర్తి. మరువని జ్ఞాపకాల ఘన కీర్తి

**పల్లె ఉమాకు కుటుంబ సభ్యుల వినమ్ర నివాళి.**

# గ్రూప్ -1 పరీక్షలకు హాజరయ్యే... మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**ఎంపిక కోసం రాష్ట్రస్థాయిలో ప్రవేశ పరీక్ష**
**రేపటినుండి సెప్టెంబరు 10 వరకు దరఖాస్తుకు అవకాశం**
**మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి, ఆగస్టు29 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబ్ క్యాలెండర్- 2026కు పోటీపడే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఉచిత శిక్షణ కోసం అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రత్యేక ప్రవేశ పరీక్షను నిర్వహించబోతున్నట్లు శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 పరీక్షలకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం)- ఏపీ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతునట్లు ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మైనారిటీ సమాజానికి చెందిన నిరుద్యోగ యువత ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి, సమాజంలో సమున్నత స్థానాన్ని అందుకోవాలన్నదే సీఎం చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

**అభ్యర్థుల ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష**
మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు. అత్యంత పారదర్శకమైన పద్ధతిలో ఉచిత శిక్షణా తరగతులకు అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో వివిధ కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబోతున్నట్టు మంత్రి తెలిపారు. ఈ ప్రవేశపరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థుల కు మాత్రమే ఉచిత శిక్షణ పొందే అర్హత లభిస్తుందన్నారు. అర్హత, ఆసక్తి కలిగినరాష్ట్ర వ్యాప్త మైనారిటీ అభ్యర్థులందరూ తమ వివరాలను "సిఈడిఎం-ఏపీ" అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో నమోదు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆఫ్ లైన్ శిక్షణా తరగతులకు దరఖాస్తు చేసుకునే వారు డిగ్రీలో కనీసం 60% మార్కులు పొంది, తెల్ల రేషన్ కార్డ్ కలిగిన కుటుంబాలకు చెందిన వారై ఉండాలన్నారు. ఆన్ లైన్ శిక్షణ కోరుకునే మైనారిటీ అభ్యర్థులకు మాత్రం పై నిబంధన వర్తించదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్: www.apced-mmwd.org లేదా 08645-297535, 7386789966 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 31వ తేది నుండి ప్రారంభమై సెప్టెంబరు 10 వ తేదితో ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థుల కనీస అర్హతలు, ప్రవేశ పరీక్ష కు సంబంధించిన పూర్తి షెడ్యూల్, ఇతర ముఖ్య వివరాలు సిఈడిఎం-ఏపీ అధికారిక వెబ్ సైట్ లో పొందుపరచడం కూడా జరిగిందని తెలిపారు.

**గ్రూప్-2 పరీక్షల ఉచిత శిక్షణ కోసం ప్రత్యేక ప్రకటన**
కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక జాబ్ క్యాలెండర్ -2026 లో భాగంగా త్వరలో విడుదలయ్యే గ్రూప్ -2 ఉద్యోగ నోటిఫికేషన్ ను దృష్టిలో వుంచుకొని గ్రూప్ -2 ఉద్యోగార్థులకు కూడా ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు. ఇందుకోసం మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేకంగా ప్రకటన జారీ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిపుణులైన అధ్యాపకులతో అందిస్తున్న ఉచిత శిక్షణను మైనారిటీ యువత సువర్ణ అవకాశంగా భావించి, పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆకాంక్షించారు

# స్వచ్ఛ ఆంధ్ర-2026 అవార్డులే లక్ష్యం

**రాష్ట్రస్థాయిలో కర్నూలు జిల్లా సత్తా చాటాలి: కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 29)**
స్వచ్ఛ ఆంధ్ర2026 అవార్డుల్లో కర్నూలు జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు.
కలెక్టర్ కార్యాలయంలో 21 ప్రభుత్వ విభాగాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర2026 అవార్డులపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న ఈ అవార్డుల కోసం రూపొందించిన టూల్‌కిట్‌ను సద్వినియోగం చేసుకుని తమ పరిధిలోని ఉత్తమ సంస్థలను ఎంపిక చేసి పోటీకి పంపాలని కలెక్టర్ సూచించారు.
స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కీలకపాత్ర పోషిస్తున్న వివిధ విభాగాలకు చెందిన స్వచ్ఛ మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్లు, రైతు బజార్లు, విద్యార్థి వసతి గృహాలు, పరిశ్రమలుఎంఎస్ఎంఈలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, గురుకుల పాఠశాలలు, కాలనీలు, పర్యాటక కేంద్రాలు, చారిత్రక ప్రదేశాలు, పట్టణనగర ఉద్యానవనాలు, దేవాలయాలుమత సంస్థలు, రైల్వే స్టేషన్లు తదితర విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచే



సంస్థలను గుర్తించాలని తెలిపారు.
ప్రతి శాఖ తమ పరిధిలోని అత్యుత్తమ ఐదు సంస్థలను జిల్లా అధికారి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక చేసిన సంస్థలకు సంబంధించిన వివరాలను సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీలోగా స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న టూల్‌కిట్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, సంబంధిత రాష్ట్ర శాఖ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.
రాష్ట్ర శాఖల నుంచి వివరాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు పంపిస్తారని, అక్కడి నుంచి స్వచ్ఛ ఆంధ్ర2026 రాష్ట్రస్థాయి అవార్డులకు సంస్థలను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు.
అదేవిధంగా జిల్లాస్థాయిలో ఎంపికైన సంస్థల నుంచి మూడు ఉత్తమ సంస్థలను జిల్లా కలెక్టర్ ఎంపిక చేస్తారని తెలిపారు. వీటికి అక్టోబర్ 2న జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర2026 జిల్లాస్థాయి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.
అన్ని ప్రభుత్వ శాఖలు తమ పరిధిలోని సంస్థలను అత్యంత జాగ్రత్తగా పరిశీలించి, ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి పోటీలో నిలపాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి సూచించారు.
సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు, బీసీఎస్సీ సంక్షేమ అధికారులు ప్రసూన, రాధిక, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, డీఎంహెచ్‌ఓ కామేశ్వరప్రసాద్, డీసీహెచ్ జఫరుల్లా, డీఈఓ సుధాకర్, ఎస్ఎస్ఏ ఏపీసీ లోకరాజు, జీఎం డీఐసీ సంజీవరాజు, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీమ్, పీడీ ఐసీడీఎస్ విజయ, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహ పర్వీన్, ఏసీ ఎండోమెంట్స్ సుధాకర్‌రెడ్డి, డీటీఓ సురేష్, టూరిజం అధికారి తిరుమలనాయుడు, కేఎంసీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం

**లయన్స్ క్లబ్ తెలుగు భాషా దినోత్సవ పురస్కారాల ప్రదానం**
**. పురస్కారాలు అందుకున్న సాహితీవేత్త రమణమూర్తి,శారదా విద్యాపీఠం తెలుగు భాష ఉపాధ్యాయులు వెంకటకృష్ణ**




**నంద్యాల ఆగస్టు 29( రిపబ్లిక్ న్యూస్) :**
శనివారం తెలుగు వ్యావహారిక పితా మహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ లయన్స్ క్లబ్ నాయకులు సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు సౌజన్యంతో స్థానిక శారదా విద్యాపీఠం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడా చంద్రశేఖర్, రీజనల్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత, సాహితీ వేత్త, రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత రమణమూర్తి,శారదా విద్యాపీఠం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తెలుగు భాష ఉపాధ్యాయులు వెంకటకృష్ణ లకు లయన్స్ క్లబ్ తెలుగు భాషా దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కిరణ్ లాల్, వాసు కుట్టి, పాఠశాల కమిటీ సభ్యురాలు వసుంధర,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతకల్లుగుంటూరు రైల్వే డబ్లింగ్, విద్యుదీకరణ పనులను వేగవంతం చేయాలి

**భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో,ఆగస్టు 29 (రిపబ్లిక్ న్యూస్)**
గుంతకల్లుగుంటూరు రైల్వే మార్గంలో చేపడుతున్న డబ్లింగ్ మరియు విద్యుదీకరణ పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గుంతకల్లుగుంటూరు రైల్వే మార్గంలో చేపడుతున్న డబ్లింగ్ పై గుంతకల్ కన్స్ట్రక్షన్స్ డివైసి సంతోష్ కుమార్, ఎస్ ఎస్ ఈ వర్క్స్ గుంతకల్ కన్స్ట్రక్షన్స్ ఆనంద్ కుమార్, యాక్షన్ / కన్స్ట్రక్షన్స్ డోన్ భగవాన్ దాస్ సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి



సుమారు 2 ఎకరాల 32 సెంట్ల భూమికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. గతంలో కోర్టు పరిధిలో ఉన్న కేసులకు సంబంధించి సంబంధిత అధికారులతో కలిసి ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. భూసేకరణకు సంబంధించిన అంశాలను వేగంగా పరిష్కరించి, రైల్వే డబ్లింగ్ మరియు విద్యుదీకరణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైల్వే ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు ప్రయాణికులు, సరుకు రవాణాకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సంబంధిత శాఖలు, రైల్వే అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

# తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గం సమన్వయకర్తగా మధుసూదన్ నాయుడు

**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 29 రిపబ్లిక్ న్యూస్**
అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా, ఏనుగంటి మధు(మధుసూదన్ నాయుడు)ను నిమిస్తున్నట్లు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశాడు. దీంతో మధుసూదన్ నాయుడు వర్గం సంబరాలు చేసుకున్నారు. ఏ పదవి ఆశించకున్న నిత్యం తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా దశాబ్దాలుగా పనిచేస్తున్న మధుసూదన్ నాయుడు ని పార్టీ గుర్తించి అతనికి ఈ పదవి ఇచ్చిందని, ఆయన నాయకత్వంలో పుంగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమై, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నిండిందని ఆయనఅభిమానులు అంటున్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com